శ్రీ శంకరాచార్య విరచిత

హరిమీడే స్తోత్రమ్

(హరిస్తుతిః) - భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

హరిమీడే స్తోత్రమ్ - భావార్థముతో -

01. స్తోష్యే భక్త్యా విష్ణుమనాదిం జగదాదిం
యస్మిన్నేతత్ సంసృతిచక్రం భ్రమతీత్థమ్।
యస్మిన్ దృష్టే నశ్యతి తత్సంసృతిచక్రం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

అంతటా వ్యాపించినవాడు, అనాదియైనవాడు, ప్రపంచమునకు కారణమైనవాడు, తనయందే సంసార చక్రమును తిప్పుచున్నవాడు, ప్రత్యక్షమైనంతనే సంసార బంధములను నశింపచేయువాడు, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించు చున్నాను.

- - - === - - -

02. యస్యైకాంశాదిత్థమశేషం జగదేతత్
ప్రాదుర్భూతం యేన పినద్ధం పునరిత్థమ్।
యేన వ్యాప్తం యేన విబుద్ధం సుఖదుఃఖైస్తం
సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

ఏ పరమాత్ముని అంశమునుండి అనంతమైన ఈ ప్రపంచము పుట్టుచున్నదో, ఎవనిచే రక్షింపబడుచున్నదో, ఎవడైతే ఈ ప్రపంచమంతా వ్యాపించి సుఖ-దుఃఖముల నుండి విడిపించుచున్నాడో, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

03. సర్వజ్ఞో యో యశ్చ హి సర్వః సకలో యో
యశ్చానన్దోఽనన్తగుణో యో గుణధామా।
యశ్చాఽవ్యక్తో వ్యస్తసమస్తః సదసద్యస్తం
సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

అంతా తెలిసినవాడు, అంతా తానైనవాడు, సకలుడు, ఆనందస్వరూపుడు, అంతులేని గుణములు కలవాడు, సద్గుణ నిలయుడు, తెలుసుకొన శక్యముకానివాడు, ప్రతిప్రాణి యందున్నవాడు, ఒక్కడు, సదసద్రూపుడు, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

04. యస్మాదన్యం నాస్త్యపి నైవం పరమార్థం
దృశ్యాదన్యో నిర్విషయజ్ఞా నమయత్వాత్॥
జ్ఞాతృజ్ఞానజ్ఞేయవిహీనోఽపి సదా జ్ఞస్తం
సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తనకంటే వేరైనదేదీ లేకపోయినా పరమార్థము కానివాడు, విషయాతీత జ్ఞానమయుడై కనబడు ప్రపంచముకంటే భిన్నమైనవాడు, తెలుసుకొనువాడు-తెలుసుకొనుట-తెలుసుకొనదగినది లేనివాడై అంతటినీ తెలుసుకొనువాడు, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

05. ఆచార్యేభ్యో లబ్ధసు సూక్ష్మాఽచ్యుతతత్త్వా
వైరాగ్యేణాభ్యాస బలాచ్చైవ ద్రఢిమ్నా।

భక్త్యైకాగ్ర్యధ్యానపరాం యం విదురీశం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

గురువులనుండి పరమాత్ముని సూక్ష్మతత్త్వమును తెలుసుకొని వైరాగ్యముతో, అభ్యాస బలముతో, ధృడచిత్తముతో, భక్తితో, యోగులు ఏకాగ్ర ధ్యానపరులై ఏ దేవుని సర్వశక్తి సంపన్నునిగా భావించుచున్నారో, అట్టి పరమాత్ముని, సంసారమనే గాఢాంధ కారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

06. ప్రాణానాయమ్యోమితి చిత్తం హృది రుద్ధ్వా
నాన్యత్స్మృత్వా తత్పునరత్రైవ విలాప్య।
క్షీణే చిత్తే భాదృశిరస్మీతి విదుర్యం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

“ ఓం ” అని జపించుచూ ప్రాణాయామం ద్వారా మనస్సును హృదయంలో నిరోధించి, వేరేదీ తలవక, చిత్తలయము నొనర్చి, తేజోరూపుడైన ఏ పరమాత్ముని యోగులు తమయందే చూచుచున్నారో, అట్టి దేవుని, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

07. యం బ్రహ్మాఖ్యం దేవమనన్యం పరిపూర్ణం
హృత్స్థం భక్తైర్లభ్యమజం సూక్ష్మమతర్క్యమ్।
ధ్యాత్వాత్మస్థం బ్రహ్మవిదో యం విదురీశం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

"బ్రహ్మ" అను పేరు కలవాడు, తనకంటే వైరైనదేదీ లేనివాడు, పరిపూర్ణుడు, హృదయము నందుండువాడు, భక్తులచే పొందబడువాడు, పుట్టుకలేనవాడు, సూక్ష్మ రూపుడు, ఆలోచనలకందనివాడు అగు దేవుని ధ్యానించి బ్రహ్మజ్ఞానులు ఎవనిని తమయందే పరమేశ్వరునిగా తెలుసుకొనుచున్నారో అట్టి దేవుని, సంసారమనే గాఢాంధ కారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

– – – === – – –

08. మాత్రాతీతం స్వాత్మవికాశాత్మవిబోధం
జ్ఞేయాతీతం జ్ఞానమయం హృద్యుప లభ్యమ్।
భావగ్రాహ్యా నన్దమనన్యం చ విదుర్యం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

భావనల కతీతుడు, అంతఃకరణమును వికసింపచేయు ఆత్మజ్ఞాన స్వరూపుడు, తెలుసుకొనుటకు శక్యముకానివాడు, జ్ఞానమయుడు అగు వానిని తమ హృదయంలో సాక్షాత్కరింప చేసుకుని యోగులు ఏ దేవుని భావముగా గ్రహింపదగిన వానినిగానూ, ఆనందరూపుడుగానూ, తమకంటే వేరు కానివానిగానూ తలచుచున్నారో అట్టి పరమాత్ముని సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించు చున్నాను.

– – – === – – –

09. యద్యద్వేద్యం వస్తుసతత్త్వం విషయాఖ్యం
తత్తద్బ్రహ్మైవేతి విదిత్వా తదహం చ।
ధ్యాయన్త్యేవం యం సనకాద్యా మునయోఽజం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

కనబడు వస్తువులన్నీ పరబ్రహ్మమే. "తత్త్వమసి" – "అహం బ్రహ్మోస్మి " అను వేదాంత సూత్రములలోని "తత్" – "అహం" అను పదములకు అర్థము ఆ పరబ్రహ్మమే అని సనకాది మహర్షులు శాశ్వతుడైన ఏ పరమాత్ముని ధ్యానించుచున్నారో, అట్టి దేవుని, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

– – – === – – –

10. యద్యద్వేద్యం తత్తదహం నేతి విహాయ
స్వాత్మజ్యోతిర్జ్ఞానమయానన్దమవాప్య।
తస్మిన్నస్మీత్యాత్మవిదో యం విదురీశం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

లోకములో కనబడునది అంతా తన కంటే భిన్నమైనదే అని భావించి స్వస్వరూపమును తెలియజేయు జ్ఞానమయమైన ఆనందము ననుభవించుచూ ఆత్మజ్ఞానులు ఏ పరమాత్ముని ధ్యానించుచున్నారో అట్టి దేవుని, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

– – – === – – –

11. హిత్వా హిత్వా దృశ్య(మశేషం)మేశం సవికల్పం
మత్వా శిష్టం భాదృశిమాత్రం గగనాభమ్।
త్యక్త్వా దేహం యం ప్రవిశన్త్యచ్యుతభక్తాస్తం
సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

బహువిధములుగా కనబడుచున్న ఈ ప్రపంచమును విడచి, ఆకాశమువలె మిగిలిన తత్త్వమును ప్రకాశించు జ్ఞానమాత్రముగా భావించి విష్ణుభక్తులు తమ

శరీరములను విడచి ఏ పరమాత్మని ప్రవేశించుచున్నారో అట్టి దేవుని, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

--- === ---

12. సర్వత్రాస్తే సర్వశరీరీ న చ సర్వః
సర్వం వేత్త్యేవేహ న యం వేత్తి హి(చ) సర్వః।
సర్వత్రాన్తర్యామితయేత్థం యమయన్ యస్తం
సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

అంతటా ఉన్నాడు, అంతా అతని శరీరమే, కానీ అంతా అతడు కాడు. అతడు తెలుసుకొనుచున్నాడు. కానీ అందరూ అతనిని తెలుసుకొనలేరు. అన్ని వస్తువులలో అతడు వ్యాపించి ఉన్నాడు. అన్నిటినీ నియమించుచున్నాడు. సంసారమనే గాఢాంధ కారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

--- === ---

13. సర్వం దృష్ట్వా స్వాత్మని యుక్త్యా జగదేతద్
దృష్ట్వాత్మాన చైవమజం సర్వజనేషు।
సర్వాత్మైకోఽస్మీతి విదుర్యం జనహృత్స్థం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

ఈ ప్రపంచమంతా తమయందే ఉన్నదని ఆత్మజ్ఞానులు యుక్తి ద్వారా తెలుసు కొనుచున్నారు. ఈవిధంగా అందరి హృదయములలో నిండి ఉన్నవాడు, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

--- === ---

Kiron Type Institute

14. సర్వత్రైవ పశ్యతి జిఘ్రత్యథ భుఙ్క్తే
స్ప్రష్టా శ్రోతా బుధ్యతి చేత్యాహురిమం యమ్।
సాక్షీ చాస్తే కర్తృషు పశ్యన్నితి చాన్యే
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

పరమాత్మ ఒక్కడే అంతటా నిండి ఉన్నాడు. అతడే చూచుచున్నాడు. వాసన చూచుచున్నాడు. తినుచున్నాడు. స్పృశించుచున్నాడు. వినుచున్నాడు. తెలుసుకొను చున్నాడు అని కొందరు జ్ఞానులు చెప్పుచున్నారు. ప్రాణులు చేయుపనులను పరమాత్మ చూచుచున్నాడని మరికొందరు చెప్పుచున్నారు. ఇట్లు బహువిధములుగా వర్ణించ బడుచున్నవాడు, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

– – – === – – –

15. పశ్యన్ శృణ్వన్నత్ర విజానన్ రసయన్ సన్
జిఘ్రన్ బిభ్రద్దేహమిమం జీవతయేత్థమ్।
ఇత్యాత్మానం యం విదురీశం విషయజ్ఞం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

ఆ దేవుడు జీవునిరూపముతో చూచుట, వినుట, తెలుసుకొనుట, రుచిచూచుట, వాసనచూచుట అను పనులు చేయుచున్నాడనీ, పరమాత్మరూపముతో అన్నిటినీ తెలుసుకొనుచున్నాడనీ ఆత్మజ్ఞానులు చెప్పుచున్నారు. సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడగు హరిని స్తుతించుచున్నాను.

– – – === – – –

16\. జాగ్రద్ ద్దృష్ట్వా స్థూలపదార్థనథ మాయాం
దృష్ట్వా స్వప్నేఽథాఽపి సుషుప్తౌ సుఖనిద్రామ్।
ఇత్యాత్మానం వీక్ష్య ముదాస్తే చ తురీయే
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

మేల్కొన్నప్పుడు స్థూలపదార్థములను చూచుచూ, కలలో మాయామయమైన సూక్ష్మపదార్థములను చూచి, గాఢనిద్రలో సుఖమునసుభవించు ఆత్మను చూచి, సమాధి స్థితిలో సంతోషపడు పరమాత్మని, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడగు హరిని స్తుతించుచున్నాను.

\- - - === - - -

17\. పశ్యఞ్ శుద్ధోఽప్యక్షర ఏకో గుణభేదాన్
నానాకారాన్ స్ఫాటికవద్భాతి విచిత్రః।
భిన్న శ్ఛినశ్చాయమజః కర్మఫలైర్యస్తం
సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

అన్నిటినీ చూచువాడు, పరిశుద్ధుడు, నాశనం లేనివాడు, అద్వితీయుడు, సత్త్వరజస్తమోగుణముల భేదం వలన స్పటికం వలే విచిత్రముగా ప్రకాశించువాడు, పుట్టుకలేనివాడైననూ కర్మఫలములచే భేదము పొందునట్టు కలబడువాడు, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

\- - - === - - -

18\. బ్రహ్మా విష్ణూ రుద్రహుతాశౌ రవిచన్ద్రావిన్ద్రో
వాయుర్యఞ్ ఇతీత్థం పరికల్ప్య।

ఏకం సన్తం యం బహుధాహుర్మతిభేదాత్
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

పరమాత్మ ఒక్కడైననూ పండితులు వారి వారి బుద్ధిననుసరించి బ్రహ్మ - విష్ణువు - మహేశ్వరుడు - అగ్ని - సూర్యుడు - చంద్రుడు - ఇంద్రుడు - వాయుము - యజ్ఞము అని పలువిధములుగా వర్ణించుచున్నారు. సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

19. సత్యం జ్ఞానం శుద్ధమనన్తం వ్యతిరిక్తం
శాన్తం గూఢం నిష్కలమానన్దమనన్యమ్।
ఇత్యాహాదౌ యం వరుణోఽసౌ భృగవేఽజం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

పూర్వకామునందు వరుణుడు తమ కుమారుడైన భృగువునకు పరమాత్ముని గురించి సత్యస్వరూపుడు, జ్ఞానరూపి, పరిశుద్ధుడు, అంతములేనివాడు, ప్రపంచము కంటే వేరైనవాడు, శాంతుడు, గూఢమైన తత్త్వముకలవాడు, భేదములు లేనివాడు, ఆనంద స్వరూపుడు, అద్వితీయుడు అని చెప్పెను. సంసారమనే గాఢాంధకారమును తొలగించు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

20. కోశానేతాన్ పఞ్చ రసాదీనతిహాయ
బ్రహ్మాస్మీతి స్వాత్మని నిశ్చిత్య దృశిస్థః।

పిత్రా శిష్టో వేద భృగుర్యం యజురన్తే
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

యజుర్వేదం బోధించిన పిదప తండ్రియైన వరుణుని ద్వారా ఉపదేశింప బడినవాడై భృగువు అన్నమయం మొదలైన ఐదుకోశములను విడచి 'అహం బ్రహ్మాస్మి' అను ఆత్మ జ్ఞానమును పొంది ఏ పరమాత్మను గురించి తెలుసుకొనెనో, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

21. యేనావిష్టో యస్య చ శక్త్యా యదధీనః
క్షేత్రజ్ఞోఽయం కారయితా జన్తుషు కర్తుః।
కర్తా భోక్తాత్మాత్ర హి యచ్ఛక్త్యధిరూఢస్తం
సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

పరమాత్మునిచే ఆదేశింపబడి, ఆయన శక్తికధీనుడైన జీవాత్మ ప్రాణులచే పనులు చేయించుచున్నాడు, పరమాత్ముని శక్తిచే అధిష్టించబడిన ఆత్మయే కర్తగానూ, భోక్తగానూ అగుచున్నది. సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

22. సృష్ట్వా సర్వం స్వాత్మతయైవేత్థమతర్క్యం
వ్యాప్యాథాన్తః కృత్స్నమిదం సృష్టమశేషమ్।
సచ్చ త్యచ్చాభూత్పరమాత్మా స య ఏకస్తం
సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

ఊహాకందని ఈ సమస్త ప్రపంచమును తన యందే సృష్టించి, పరమాత్మ తాను సృష్టించిన దానియందే అంతటా వ్యాపించి, ఒక్కడై ఉండి కూడ పలువిధములుగా కనబడుచున్నాడు. సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

23. వేదాన్తైశ్చాధ్యాత్మికశాస్త్రైశ్చ పురాణైః
శాస్త్రైశ్చాన్యైం సాత్వతతన్త్రైశ్చ యమీశమ్।
దృష్ట్వాథాన్తశ్చేతసి బుద్ధ్వా వివిశుర్యం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

వేదాంతములు - ఆధ్యాత్మిక శాస్త్రములు - పురాణములు - ఇతర శాస్త్రములు - తంత్రములు మొదలగు వాటిచే ఏ పరమాత్ముని తెలుసుకొని, మనసులో ధ్యానించి ఆత్మజ్ఞానులు ఎవనియందు లీనమగుచున్నారో, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

24. శ్రద్ధాభక్తిధ్యానశమాద్యైర్యతమానైర్జ్ఞా
తుం శక్యో దేవ ఇహైవాశు య ఈశః।
దుర్విజ్ఞేయో జన్మశతైశ్చాఽపి వినా తైస్తం
సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

శ్రద్ధ - భక్తి - జ్ఞానము - ఇంద్రియ నిగ్రహము మొదలగు వాటిద్వారా ప్రయత్నించువారికి పరమాత్మ ఇచటనే శీఘ్రముగా లభ్యమగును. శ్రద్ధ మొదలైనివి లేనిచో వంద జన్మలెత్తినా పరమాత్మ గురించి తెలియదు. సంసారమనే గాఢాంధ కారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

25. యస్యాతర్క్యం స్వాత్మవిభూతేః పరమార్థం
సర్వం ఖల్విత్యత్ర నిరుక్తం శ్రుతివిద్భిః।
తజ్జాదిత్వాదబ్ధితరఙ్గాభమభిన్నం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

ఊహలకందని పరమాత్మతత్త్వము యొక్క పరమార్థము వేదపండితులచే 'సర్వం ఖల్విదం బ్రహ్మ-జన్మాద్యస్యయతః' అను వేదాంత వచనములలో 'సముద్రము తరంగముల వలే వేరుకానిది' అని చెప్పబడినది. సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

26. దృష్ట్వా గీతాస్వక్షరతత్త్వం విధినాజం
భక్త్యా గుర్వ్యాఽఽలభ్య హృదిస్థం దృశిమాత్రమ్।
ధ్యాత్వా తస్మిన్న స్మ్యహమిత్యత్ర విదుర్యం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

భగవద్గీతలోని అక్షరముల తత్త్వమును శాస్త్రప్రకారం తెలుసుకొని, మిక్కిలి భక్తితో హృదయమునందు పరమాత్ముని నిలుపుకొని, ధ్యానించి, ఆయనయందే తానున్నాని భావించువారి సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడగు హరిని స్తుతించు చున్నాను.

- - - === - - -

27. క్షేత్రజ్ఞత్వం ప్రాప్య విభుః పఞ్చముఖైర్యో
భుఙ్క్తేఽజస్రం భోగ్యపదార్థాన్ ప్రకృతిస్థః।

క్షేత్రే క్షేత్రేఽప్స్వ్వస్థువదేకో బహుధాస్తే
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

అంతటా వ్యాపించిన ఆ పరమాత్మ క్షేత్రజ్ఞుడై ప్రకృతియందుండి పంచేంద్రియములతో భోగములను ఎల్లప్పుడు అనుభవించుచున్నాడు. నీటిలో చందమామ వలే ఒక్కడే పలువిధములుగా కనబడుచున్నాడు. సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడగు హరిని స్తుతించుచున్నాను.

– – – === – – –

28. యుక్త్యాలోడ్య వ్యాసవచాంస్యత్ర హి లభ్యః
క్షేత్రక్షేత్రజ్ఞాన్తరవిద్భిః పురుషాఖ్యః।
యోఽహం సోఽసౌ సోఽస్మ్యహమేవేతి విదుర్యం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

వ్యాసమహర్షి చెప్పిన వేదాంత వచనములను ఆలోచించి క్షేత్రము – క్షేత్రజ్ఞుడు అను భేదములను అర్థం చేసుకు(కొ)న్న పండితులకు పరమాత్మ ఇచటనే లభించును. నేనే ఆయన అనీ, అయనే నేననీ ఏ పరమాత్మ గురించి పండుతులు తెలుసుకొనుచున్నారో అట్టి – సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించు చున్నాను.

– – – === – – –

29. ఏకీకృత్యానేకశరీరస్థమిమం జ్ఞం
యం విజ్ఞాయేహైవ స ఏవాశు భవన్తి।
యస్మింల్లీనా నేహ పునర్జన్మ లభన్తే
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

అనేక శరీరములందుండు పరమాత్ముని ఒక్కడిగా చూడగలిగినవారు ఇచటనే శీఘ్రముగా ముక్తిని పొందెదరు. అట్టివారు మరల జన్మించరు. సంసారమనే గాఢాంధ కారమును తొలగించువాడగు హరిని స్తుతించుచున్నాను.

– – – === – – –

30. ద్వన్ద్వైకత్వం యచ్చ మధుబ్రాహ్మణవాక్యైః
కృత్వా శక్రోపాసనమాసాద్య విభూత్యా।
యోఽసౌ సోఽహం సోఽస్మ్యహమేవేతి విదుర్యం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

" మధుబ్రాహ్మణము " అను వేదవాక్యములచే రెండూ ఒక్కటే అని భావించి ఇంద్రోపాసన వైభవముచే " ఇతడు నేను - నేనే ఇతడు " అని పండితులు ఏ పరమాత్ముని గురించి తెలుసుకొనుచున్నారో, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

– – – === – – –

31. యోఽయం దేహే చేష్టయితాఽన్తఃకరణస్థః
సూర్యే చాసౌ తాపయితా సోఽస్మ్యహమేవ।
ఇత్యాత్మైక్యోపాసనయా యం విదురీశం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

అంతఃకరణమునందుండి శరీరమును నడిపించువాడు, సూర్యునియందుండి తపింపచేయువాడు, అగు పరమాత్మను నేనే అని ఐక్యోపాసనద్వారా యోగులు ఏ దేవుని గురించి తెలుసుకొనుచున్నారో, సంసారమనే గాఢాంధకారమును తొలగించు వాడగు హరిని స్తుతించుచున్నాను.

\- - - === - - -

32\. విజ్ఞానాంశో యస్య సతః శక్త్యధిరూఢో
బుద్ధిర్బుధ్యత్యత్ర బహిర్బోధ్యపదార్థాన్।
నైవాన్తఃస్థం బుధ్యతి తం బోధయితారం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

పరమాత్ముని శక్తితో కలసిన విజ్ఞానాంశమైన బుద్ధి ఈ ప్రపంచము నందున్న బాహ్యపదార్థములను తెలుసుకొనుచున్నది. కానీ లోపలనున్న బోధకుని తెలుసుకొనుట లేదు. బోధకుడు, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించు చున్నాను.

\- - - === - - -

33\. కోఽయం దేహే దేవ ఇతీత్థం సువిచార్య
జ్ఞాతా శ్రోతాఽఽనన్దయితా చైష హి దేవః।
ఇత్యాలోచ్య జ్ఞాంశ ఇహాస్మీతి విదుర్యం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

ఈ శరీరమునందున్న దేవుడెవడు? అని విచారించగా తెలుసుకొనువాడు, వినువాడు, ఆలోచించువాడే దేవుడని తెలియుచున్నది. " బుద్ధిరూపంగా " ఉన్నది నేనే అని ఏ పరమాత్ముని గురించి యోగులు తెలుసుకొనుచున్నారో, సంసారమనే గాఢాంధ కారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

\- - - === - - -

34\. కో హ్యేవాన్యాదాత్మని న స్యాదయమేష
హ్యేవానన్దః ప్రాణితి చాపానితి చేతి।

Kiron Type Institute

ఇత్యస్తిత్వం వక్త్యుపపత్త్యా శ్రుతిరేషా
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

ఆనంద స్వరూపుడగు పరమాత్మ శరీరమునందు లేనిచో ఎవడు బ్రతుకును? ఎవడు ఉచ్ఛ్వాస నిశ్వాసములను పొందును? అని యుక్తిపూర్వకముగా వేదము ఏదేవుని అస్తిత్వమును నిరూపించుచున్నదో, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

35. ప్రాణో వాఽహం వాక్శ్రవణాదీని మనో వా
బుద్ధిర్వాహం వ్యస్త ఉతాహోఽపి సమస్తః।
ఇత్యాలోచ్య జ్ఞప్తిరిహాస్మీతి విదుర్యం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

"నేను" అనగా ప్రాణమా? వాక్కు మొదలయిన కర్మేంద్రియములా? చెవి మొదలైన జ్ఞానేంద్రియములా? మనస్సా? బుద్ధా? వీటిలో ఏది ఒక్కటా? అన్నీనా? అని ఆలోచించి, "జ్ఞానము నేను" అని ఏపరమాత్మని గురించి పండితులు తెలుసుకొనుచున్నారో, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

36. నాహం ప్రాణో నైవ శరీరం న మనోఽహం
నాహం బుద్ధిర్నాహ మహాఙ్కారధియౌ చ।
యోఽత్ర జ్ఞాంశః సోఽస్మ్యహమేవేతి విదుర్యం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

నేను ప్రాణమూ కాను - శరీరము కాను - మనస్సు నేను కాను - నేను బుద్ధి కాను - అహంకారము, మహత్తు నేను కాను, వీటన్నిటిలోని జ్ఞానము నేనని పండితులు ఏపరమాత్ముని గురించి తెలుసుకొనుచున్నారో, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

37. సత్తామాత్రం కేవలవిజ్ఞానమజం సత్
సూక్ష్మం నిత్యం తత్త్వమసీత్యాత్మసుతాయ।
సామ్నామన్తే ప్రాహ పితా యం విభుమాద్యం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

సామవేదమును బోధించిన పిదప ఉద్దాలకుడు, తన కుమారుడైన శ్వేతకేతువుకు " సత్తామాత్రము - కేవల విజ్ఞానము - పుట్టుక లేనిది - సూక్ష్మమైనది - నిత్యమైనది అగు తత్త్వము నీవే " అని అంతటా వ్యాపించిఉన్న ఆరాధ్యుడైన ఏ పరమాత్ముని గురించి ఉపదేశించెనో అట్టి సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

38. మూర్తామూర్తే పూర్వమపోహ్యాథ సమాధౌ
దృశ్యం సర్వం నేతి చ నేతీతి విహాయ।
చైతన్యాంశే స్వాత్మని సన్తం చ విదుర్యం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

ఆత్మజ్ఞానులు సమాధిస్థితిలో మూర్త - అమూర్త పదార్థములను తొలగించి, "కనబడుచున్నదంతా లేనిదే" అనీ, అది "శూన్యము కాదు" అని తెలుసుకొని దానిని వదిలి చైతన్యాంశమైన, తమ ఆత్మయందున్న ఏపరమాత్మని గురించి తెలుసుకొనుచన్నారో అట్టి సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

39. ఓతం ప్రోతం యత్ర చ సర్వం గగనాన్తం
యోఽస్థూలాఽనణ్వాదిషు సిద్ధోఽక్షరసఙ్జ్ఞః।
జ్ఞాతాఽతోఽన్యో నేత్యుపలభ్యో నచ వేద్యస్తం
సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

ఆకాశం వరకూ ఉన్న సమస్త పదార్థములు పరమాత్మయందే వస్త్రములో దారము వలే నిలువుగానూ - అడ్డముగానూ అల్లుకొని ఉన్నవి. పరమాత్మ స్థలముకాడు. అణువు కాడు, నాశములేనివాడు. అంతకంటే జ్ఞాని వేరొకడు లేడు. తెలుసుకొనుటకు శక్యం కానివాడు సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

40. తావత్సర్వం సత్యమివాభాతి యదేతద్
యావత్సోఽస్మిత్యాత్మని యో జ్ఞో న హి దృష్టః।
దృష్టే యస్మిన్సర్వమసత్యం భవతీదం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

" అ పరమాత్మే నేను " అనే ఆత్మజ్ఞాన మేర్పడునంతవరకూ ఈ కనబడు ప్రపంచమంతా సత్యముగానే అనిపించును. ఆత్మజ్ఞానమేర్పడినంతనే ఇది అంతా అన్యమని తెలియును. అట్టి పరమాత్ముని, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

41. రాగాముక్తం లోహయుతం హేమ యథాగ్నౌ
యోగాష్టాఙ్గైరుజ్జ్వలితజ్ఞానమయాగ్నౌ।
దగ్ధ్వాత్మానం జ్ఞం పరిశిష్టం చ విదుర్యం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

ఇతరలోహములతో కలసిన బంగారమును అగ్నిలో కాల్చి శుద్ధపరచినట్లుగా, రాగద్వేషములతో మలినమైన అంతఃకరణమును జ్ఞానాగ్నిలో దహించగా మిగిలిన శుద్ధమైన జ్ఞానమును ఏ పరమాత్మగా యోగులు భావించుచున్నారో అట్టి సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడగు హరిని స్తుతించుచున్నాను.

- - - === - - -

42. యం విజ్ఞానజ్యోతిషమాద్యం సువిభాన్తం
హృద్యర్కేన్ద్వగ్న్యోకసమీడ్యం తడిదాభమ్।
భక్త్యాఽఽరాధ్యైహైవ విశన్త్యాత్మని సన్తం
తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

మానవుల హృదయములలో ప్రకాశించు విజ్ఞాన జ్యోతియే పరమాత్మ. అది సూర్య, చంద్ర, అగ్నులకు నివాసము. స్తుతింపదగినది. దానినే భక్తితో ఆరాధించి యోగులు దానిలో ప్రవేశించుచున్నారు. అట్టి పరమాత్మ, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

– – – === – – –

43. పాయాద్భక్తం స్వాత్మని సన్తం పురుషం యో
భక్త్యా స్తౌతీత్యాఙ్గిరసం విష్ణురిమం మామ్।
ఇత్యాత్మానం స్వాత్మని సంహృత్య సదైకస్తం
సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

తం సంసారధ్వాన్తవినాశం హరిమీడే॥

పరమాత్మయందే ఉండి, ఆయనను స్తుతించు చున్నవాడను, భక్తుడను, ఆంగిరసుడను ఐన నన్ను విష్ణువు రక్షించును. ఈ విధంగా తనలో ఐక్యం చేసుకొనువాడు, సంసారమనే గాఢాంధకారమును తొలగించువాడు అగు హరిని స్తుతించుచున్నాను.

– – – === – – –

44. ఇత్థం స్తోత్రం భక్తజనేడ్యం భవభీతిధ్వాన్తార్కాభం
భగవత్పాదీయమిదం యః।
విష్ణోర్లోకం పఠతి శృణోతి వ్రజతి జ్ఞో జ్ఞానం
జ్ఞేయం స్వాత్మని చాప్నోతి మనుష్యః॥

– – – === – – –

– – ఇతి శ్రీ మచ్ఛఙ్కరభగవతః కృతః “ హరిమీడే స్తోత్రమ్ ” సంపూర్ణమ్ – –

– – – === – – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)

Kiron Type Institute